నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జులై 03, 2024 | www.navatelangana.com

ఖాళీపోస్టులను భర్తీ చేయాలి



- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేశ్

నవతెలంగాణ -చిట్యాల టౌన్

రాష్ట్రంలో వెంటనే మెగా డీఎస్సీ , గ్రూప్స్‌కు సంబంధించిన ఉద్యోగాలన్నింటిని వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ లో ఉద్యోగాలతో పాటు నేటి వరకు ఉన్న ఖాళీలను కూడా భర్తీ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. వెంటనే ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జిట్టా రమేష్, వడ్డగాని మహేష్, అవిశెట్టి కిరణ్ ,సురేష్ ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన చిరుమర్తి



నవ తెలంగాణ -నకిరేకల్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను మంగళవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.

విష జ్వరాలు..విజృంభణ

- బాధితులతో నిండుతున్న ఆస్పత్రులు
- ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్న బాధితులు
- మున్సిపాలిటీలు, గ్రామాల్లో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో ప్రత్యేకాధికారులు విఫలం



వానలు అడపదడపా కురుస్తూ వాతావరణ పరిస్థితులు మారడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గత మే నెల కంటే ప్రస్తుత జులై ఆరంభం వరకు జ్వర పీడితులు అధిక సంఖ్యలో ఆసుపత్రికి వెళ్తున్నారు. నల్లగొండ జిల్లాలో పల్లె, పట్నం అన్న తేడా లేకుండా ఆసుపత్రులు జ్వర పీడితులతో నిండిపోతున్నాయి. వర్షాకాలం ప్రారంభంలోనే జ్వరాలు ప్రభలుతుండడంతో ప్రాణభయంతో రోగులు ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించి వేల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ఇదేలదునుగా భావించి టెస్టుల పేరుతో దోచుకుంటున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేవారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పారిశుద్ధ్యంలోపం కారణంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. జిల్లాలోని దాదాపు అన్ని ఇళ్లలో జ్వరం, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరోచనాలు లాంటి సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న రోగులను వైద్యులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలతో రోగులు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రభలకుండ తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యశాఖ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆదేశించినా గ్రామస్థాయిలో మాత్రం ప్రజల్లో వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంలో వైద్యశాఖ విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాబల్యం అధికంగా ఉండే దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము గుండ్లపల్లి, త్రిపురారం మండలాలలో టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధి పీడితులు ఎక్కువగా ఆసుపత్రులకు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

ఇప్పటికి 46 డెంగ్యూ కేసుల నమోదు

వైద్యశాఖ అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు 46 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం జిల్లాలో 241 డెంగ్యూ కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 46 డెంగ్యూ కేసు నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ గణాంకాలు కేవలం అధికారుల దృష్టికి వచ్చినవి మాత్రమే కానీ జిల్లాలో పలువురు డెంగ్యూ బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి వైద్యం చేయించుకుంటున్నారు. వీరి వివరాలు వైద్యశాఖ అధికారులు చేపట్టిన సర్వేలో నమోదు కానట్లు తెలుస్తోంది. మలేరియా, టైఫాయిడ్, ఒళ్ళు నొప్పులు, విరోచనాలతో పలువురు బాధితులు ఆస్పత్రుల్లో చేరుతున్నా వారి వివరాలు ఆరోగ్య శాఖ సేకరించడం లేదు. దీంతో వైద్యశాఖ చెబుతున్న గణాంకాలు వాస్తవం కాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జ్వర పీడితులు ఆసుపత్రికి వస్తే మొదట ప్లేట్లెట్స్ పరీక్ష చేయిస్తున్న వైద్యులు ప్లేట్లెట్స్ పూర్తిగా పడిపోయాయని రక్తం ఎక్కించాలని లేకపోతే ప్రాణాలకు ముప్పు ఉంటుందని రోగి బంధువులకు చెప్పి వేల రూపాయలను దండుకుంటున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లాలోని ఆసుపత్రులలో ఇప్పటివరకు ఎంతమందికి డెంగ్యూ కేసులకు చికిత్స అందించారన్న సమాచారాన్ని తెలుసుకుంటే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

వైరల్ ఫీవర్ వివరాలు...

గత జూన్ నెల మాసానికి సంబంధించి నల్లగొండ జిల్లాలో వైరల్ ఫీవర్ బాధితులు భారీగానే ఉన్నారు. జూన్ ఒకటవ తేదీ నుండి నేటి వరకు వైరల్ ఫీవర్ బాధితులు 288 మంది ఉన్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు.

పెరుగుతున్న ఓపీ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓపీ సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. సాధరణ రోజులలో 800 నుండి 900 వరకు నమోదయ్యే ఓపి నేడు 1500 వరకు పెరిగింది. సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓపి సంఖ్య 1452 గా నమోదైనట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. శనివారం రోజు 1196 ఓపి నమోదు కాగా, సెలవు రోజైన ఆదివారం నాడు ఎమర్జెన్సీ ఓపి 230 గా నమోదయింది.

వైద్య సిబ్బందితో సర్వే చేపిస్తున్నాం...

కళ్యాణ చక్రవర్తి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నల్లగొండ

అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే లక్ష్యంతో వైద్య సిబ్బందితో గ్రామాలలో సర్వే చేపిస్తున్నాం. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ. జ్వర పీడితులు అనవసరంగా ఆందోళన చెందొద్దు. ప్రతి పిహెచ్సిలో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో 34 పీహెచ్సీలు, 4 ఏరియా ఆసుపత్రులు,195 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు,180 మంది మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఉన్నారు.గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు, జ్వర పీడితులను గుర్తించి వైద్యం అందేలా చూస్తున్నారు.

సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్విగార్డెన్‌లో ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకులు మారడం లేదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వాల సంస్థలను ప్రయివేటు పరం చేసి ప్రజల సంపదను ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్మిక, రైతంగా, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. దేశ సంపదను కాపాడుకోవడంతోపాటు ప్రజా సంక్షేమం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్యకర్తలు రాజకీయ, ఆర్థిక విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేసే విధంగా కార్యకర్తలకు చేరాలన్నారు. గ్రామ వార్డుల స్థాయిలో ప్రజా సమస్యల గురించి గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం- వర్తమాన భారతదేశం అనే అంశంపై బోధించారు మధ్యాహ్నం పార్టీ నిర్మాణం పై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ బోధించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, పరశురాములు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, రొంది శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధనా, పగిడోజు రామ్మూర్తి, జాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.



నేడు, రేపు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లోనూ బుధ, గురువారాలు రెండు రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈ విషయమై జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కార్యాలయాలలో శానిటేషన్ సరిగా ఉండటం లేదని, టాయిలెట్లు సరిగా లేవని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేందుకుగాను ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాల్సిన అవసరముందన్నారు. కార్యాలయంలో బూజు, దుమ్ము,ధూళి ఉండకుండా శుభ్రం చేయాలని, అలాగే కార్యాలయ ఆవరణలో, బయటి వైపు ఎలాంటి పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలన్నారు. టాయిలెట్లలో నిరంతరం నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండాలని,అలాగే డోర్లు సరిగా ఉండాలని, ఎక్కడైనా అవసరమైతే తక్షణమే మరమ్మతులు చేయించుకోవాలని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



విభాగాల అధిపతులతో సమీక్ష...

అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సెక్షన్ల విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం కార్యాలయానికి వచ్చి విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించాలని, అదేవిధంగా ఫైళ్లు సైతం జాప్యం లేకుండా పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, జిల్లా ఇన్‌ఫార్మాటిక్ అధికారి గణపతి రావు, ఆయా విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల స్థానంలో అధికారులదే బాధ్యత

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ



ప్రజా ప్రతినిధుల స్థానంలో అధికారులే బాధ్యత వహించాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ అధ్యక్షతన జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో విద్య, వైద్యం, విద్యుత్తు సాగు ,తాగునీటి పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల మన్నన పొందినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. బలహీన పడిన స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా ఎంపీపీ నల్ల గాసు జాను యాదవ్ ,జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్ లతోపాటు ఎంపీటీసీ ,కోఆప్షన్ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి, తహసిల్దారు సంతోష్ కిరణ్ ,డి ఎల్ పి ఓ రామ్మోహన్రావు ,మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మెన్ వత్య దేవేందర్ నాయక్ ,మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి , సిరందాసు కృష్ణయ్య, దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, కోర్ర రామ్ సింగ్ ,ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శుల తదితరులు పాల్గొన్నారు.

చందంపేట మండలంలో

చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్ అధ్యక్షతన జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నరు. వివిధ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా ఎంపీపీ పార్వతి చందు నాయక్, జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్ వైస్ ఎంపీపీ జాలే ప్రేమలత నరసింహారెడ్డి ,ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి , పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ,సిరాజ్ ఖాన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపర్చాలి

- డంపింగ్ యార్డ్ సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలో చెత్తని సేకరించే మున్సిపల్ వాహనాలు సరిగా రావడం లేదు అని ప్రజల ఫిర్యాదుల మేరకు పట్టణంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ ని మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. యార్డ్ నందు గల చెత్త సేకరించే వాహనాల రిజిస్టర్ పరిశీలించి వాహనాల వివరాలు, ఎన్ని ట్రిప్పులు తీరుగుతు న్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనం రిడింగ్ కూడా ప్రతి రోజు రిజిస్టర్ లో ఉంచాలని అక్కడి సిబ్బందికి సూచించారు.. అనంతరం డంపింగ్ యార్డ్ అంతా తిరిగి చూసి అక్కడ పనులు సరిగా లేవని మున్సిపల్ ఇన్‌చార్జికి కాల్ చేసి కచ్చితంగా డంపింగ్ యార్డ్ సందర్శించి వాహనాల వివరాలు, ఇక్కడి పరిసరాలు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం వాహనాల డ్రైవర్స్ తో మాట్లాడుతూ మీరు చేసే ఉద్యోగం నాయకుల కోసం కాదని , ప్రజల కోసం పని చేయండి నిజాయతీగా పని చేస్తే మీకు తోడుగా నేను ఉంటానని హామీనిచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు కాల్ చేసి డంపింగ్ యార్డ్ లోకి వాహనాలు వెళ్ళే దారి సరిగా లేదు కావున వెంటనే సాయంత్రం వరకు మున్సిపల్ డోజర్స్ తో చెత్తని ఒక దగ్గర చేసి దారిని చేయాలి అని సూచించారు . మిర్యాలగూడ పట్టణం ఉత్తమ పారిశుధ్య పట్టణంగా తీర్చి దిద్దాలని నేను ప్రయత్నం చేస్తున్నానని దానికి అధికారులు, కార్మికులు, ప్రజలు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

ఐకేపీ వీవోఏలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో వీవోఏలుగా పనిచేస్తున్న అందరికీ 26 వేల కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో వీవోఏల జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఎం. మంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకేపీ, వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా 'మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని' చెప్పిన రేవంత్ రెడ్డి, సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్ గా ఉన్నారని అందుకోసం వెంటనే వివో ఏ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. వీవోఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు, ఏపీఎంలు వేధిస్తున్నారని, వీవోఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేస్తుపిస్తూన్నారని అన్నారు.వివిధ కారణాల చేత తొలగించిన వీవోఏలందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీవోఏల సమస్యల పరిష్కారానికి ఈనెల 8న ఏపీఎంలకు వినతిపత్రం ఇవ్వాలని కోరారు.

జిల్లా నూతన కమిటీ...

వీవోఏల జిల్లా నూతన కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవాధ్యక్షులుగా సిహెచ్. లక్ష్మీనారాయణ, అధ్యక్షులుగా చిలుముల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా పి. సులోచన, ఉపాధ్యక్షులుగా ఎం. మంగమ్మ, ఎం. జంగయ్య, జి. సువర్ణ, హాలియా, సహాయ కార్యదర్శిలుగా జె. లలిత, కే. రేణుకముని నాయక్ , ఎ. పాపయ్య, కె. చంద్రకళ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా ఎస్ కె పర్వన, కమిటీ సభ్యులుగా సురేష్ లలిత, బద్రి, సైదులు, సైదమ్మ చంద్రకళ, మంజుల నాగమణి,పుష్పలత, నాగమణి, గద్దపాటి నగేష్ తదితరులను ఎన్నుకున్నారు.

రూ.30లక్షలతో మురుగు కాల్వల్లో పూడికతీత పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

- సమావేశానికి హాజరు కాని కాంగ్రెస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని రెండు ప్రధాన మురుగు కాల్వల్లో పూడికతీత పనులు సుమారు రూ.30లక్షలతో చేపట్టే పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. సోమవారం కార్యాలయ సమావేశం హాలులో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ ఎండీ.యూసుఫ్ మిర్యాలగూడ బైపాస్ రోడ్డు నందిపాడు శివారు నుండి ఒహెచ్ఎస్ఆర్ గీతామందిర్ వరకు రూ.5లక్షలు, ఓహెచ్ఎస్ఆర్ గీతా మందిర్ నుండి బంగారుగడ్డ వరకు రూ.5లక్షలు, విటి థియేటర్ వంతెన నుండి రాంనగర్ వంతెన వరకు రూ.5లక్షలు, రాంనగర్ వంతెన నుండి హిందూ శ్మశాన వాటిక వరకు రూ.5లక్షల వ్యయంతో ప్రధాన మురుగు కాల్వలో పూడిక తీత, హనుమాన్ పేట మస్జిద్ హనుమాన్ పేట వంతెన వరకు రూ.5లక్షలు, వంతెన నుండి నుండి ముత్తిరెడ్డికుంట వంతెన వరకు రూ.5లక్షలతో మురుగు కాల్వలో పూడిక తీత పనులు చేపట్టేందుకు ఏజెండాలపై ప్రతిపాదించగా సమావేశంలో చర్చించారు. పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. మిర్యాలగూడ బై పాస్ రోడ్డుపై 4 ఫ్లై ఓవర్లు మంజూరు చేయడం పట్ల చైర్మెన్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి మంత్రి కే. వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పారిశుధ్య పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ,చిన్న చిన్న మురుగు కాల్వల్లో కూడా శుభ్రం చేయడం మరిచారని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండీ. ఇలియాస్ ఆరోపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, టీ.సుజాతపిచ్చిరెడ్డి, దుర్గా సత్యం, ఉదయభస్కర్, ఎంఎ.సలీం, కుర్ర చైతన్య, టీ.స్వర్ణలత వజ్రం సతినేని స్రవంతి శ్రీనివాస్, ఉబ్బపల్లి వెంకమ్మ సాదేఖబేగం ఖాదర్, ఆర్.కమ్లి, ఎం.రాణి, బి.దేవకమ్మ అయోధ్య, బిజెపి కౌన్సిలర్ చిలుకూరు రమాదేవి శ్యాం, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్న, టీపిఓ సోమయ్య రెవిన్యూ ఆఫీసర్ టీ.కల్యాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జెఎఓ ధనుంజయ, తదితర అధికారులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 8 మంది, కాంగ్రెస్ లోకి మారిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు 12 మంది, బీజేపికి చెందిన ఒకరు హాజరయ్యారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ కొరత తీర్చాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవ తెలంగాణ -నార్కట్ పల్లి /కనగల్



నిరుపేదలకు ప్రాథమికంగా వైద్యం అందించే పీహెచ్సీలలో స్టాఫ్ కొరత తీవ్రంగా ఉందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు అవసరమైన స్టాఫ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నార్కట్ పల్లి పీహెచ్‌సీ, కట్టంగూరు పీహెచ్‌సీలో కనీస సౌకర్యాలపై ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పీహెచ్‌సీలకు మెయింటెనెన్స్ నిధులు రాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువైనాయన్నారు. కనీసం స్వీపర్ కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు .రాత్రి వాచ్ మెన్ అసలే లేరని తెలిపారు. అవసరమైన అన్ని రకాల మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా సెకండ్ ఏఎన్ఎం, ఏఎన్ఎం పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, జాల యాదమ్మ, సుకన్య రుక్మమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు పక్కాభవనాలు నిర్మించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు

నవతెలంగాణ -నకిరేకల్




జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం కెవిపిఎస్ నకిరేకల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సంక్షేమ హాస్టలను పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన సంక్షేమ హాస్టల్స్ తీరు మారలేదని, వానొస్తే వలవల ఎండోస్తే గలగల తీరుగా ఉందన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేకపోవడం వలన అరకొర సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యాలకు గురై అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రతి మండలంలో వసతి గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టల్ లో మెనూ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, అరవింద్, జమదగ్ని పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ ముష్కన్-10 కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ నెల1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.18 ఏండ్లలోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపెనీల్లో పనిచేస్తూ రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం, లేదా స్టేట్ హోంకు పంపించనున్నట్టు తెలిపారు.పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హెూటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు.నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బీ డీఎస్పీ రమేశ్, డీసీఆర్బీ డీఎస్పీ సైదా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ కృష్ణ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సక్కుబాయి, అసిస్టెంట్ లేబర్ ఆపిసర్ రాజు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ, వైద్యశాఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జులై 03, 2024 | www.navatelangana.com

7న హలో మాదిగ.. చలో హైదరాబాద్

నవతెలంగాణ కోదాడరూరల్

జులై 7న హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్టేట్ సెక్రటరీ, నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాణాల అబ్రహం పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని చిమిరియాల గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య అధ్యక్షతన జులై 7న రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్‌తో కలిసి విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ నాయకత్వంలో గ్రామ, గ్రామాన మాదిగ, మాదిగ ఉపకలాలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అమరబోయిన సంజీవరావు మాదిగ, అమరబోయిన జయరాజు మాదిగ, పెసరమిల్లి రవీంద్ర, కాంపాటి కళ్యాణం, దుద్దెల లింగారావు, కొండ రాజా, తీగల చంద్రశేఖర్, కే సుందర్, బాబు రావు పాల్గొన్నారు.

11వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులకు వినతి



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండలో గల స్థానిక 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సామాజిక కార్యకర్త గోవిందా నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని డ్రెయినేజీల్లో మరుగు పేరుకొని పోయిందని, పారిశుధ్య నిర్వహణ సరిగాలేదని మహిళలకు షీ టాయిలెట్స్, వీధి దీపాలు వెలగకపోవడంతో పాటు సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టవలసి ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చింతా రామకృష్ణ, కందుల శ్రీరాములు, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కనీస మద్దతు ధరచట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో మద్దతుధర చట్టం చేయాలని కోరుతూ ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను నట్టేట ముంచుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రైతులు పంటల సాగుకు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50శాతం కలిపి మద్దతు ప్రకటించవలసి ఉండగా, అందుకు విరుద్ధంగా రైతులు పెట్టిన పెట్టుబడి ఖర్చును తగ్గించి చూపి మద్దతు ధర ప్రకటించడం సరైనది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ తరహాలో రాష్ట్రంలో ధరల నిర్ణయాక కమిషన్ వేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలు మొత్తాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలుదారుల కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, రైతు సంఘం పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాశం వీరబాబు,రేపాకుల మురళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, జీఎం ఎఫ్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, వట్టెప సైదులు, పోసన బోయిన హుస్సేన్, తుమ్మ కొమ్మయోన, జక్కుల వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, రేపాకుల వీరస్వామి,శీలం సాంబయ్య, దుగ్గి వేణు, గణపారపు శ్రీను, రేపాకుల వెంకన్న, గుండు సైదులు, సిద్ధలబిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ పోస్టర్ ఆవిర్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలంటూ మంగళవారం రామన్నగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నరసమ్మ పాల్గొని మాట్లాడుతూ . ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ నాయకులు కొండేటి సంజీవరెడ్డి, రామన్నగూడెం గ్రామ కార్యదర్శి ఎల్లం కొండ వీరారెడ్డి, గ్రామ నాయకులు సోమరపు పిచ్చయ్య, పన్నాల వెంకట్ రెడ్డి, బత్తుల వీరయ్య, దామెర శ్రీను, మల్లారెడ్డి, చిరంజీవి, సంఘ వీరయ్య, బాదే రాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

మహిళల రక్షణకు పటిష్ట భద్రత

- షీ టీమ్స్‌పై చివ్వెంల కస్తూర్బా పాఠశాలలో అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చివ్వెంల



మహిళల రక్షణకు షీటీం పటిష్టంగా పని చేస్తోందని, విద్యార్థినిలు ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తేవాలని షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సూర్యాపేట షీటీం ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం షీ టీమ్స్, మహిళల భద్రత, రక్షణపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థులు మానసిక ధైర్యం కలిగి ఉండాలని, సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, షీ టీమ్స్ ఏఎస్‌ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, చివ్వెంల పోలీస్ స్టేషన్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, లింగయ్య, కానిస్టేబుల్ భూపాల్ రెడ్డి, సైదులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు పనిభారం పెరిగిందని, కానీ పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ప్రతి పనికి వారితో చాకిరీ చేయించుకుంటూ, అందుకు తగిన వేతనంగా జీతం ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో ఇంటి ఇంటికి తిరుగుతూ సర్వేలు చేస్తు ప్రభుత్వ విధులను నిర్వహించి ఎన్నికల సమయంలో విధులను నిర్వహిస్తూ అన్ని రకాల ప్రభుత్వ సేవలు చేసినా.. కనీసం ఆశా వర్కర్లకు పిఎఫ్ ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే వారి వేతనాలు పెంచి వారి డిమాండ్ల ను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన వారిని ఏఎన్‌ఎంలుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా, భవాని, రూప నాగమణి జయమ్మ గోవిందమ్మ సుజాత, భూబమ్మ పాల్గొన్నారు

రేపు నియోజకవర్గంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-హుజూర్ నగర్

రేపు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కోదాడ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. పనుల పురోగతి జరగాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలపై అధికారులతో చర్చిస్తారు కోదాడలో ముస్లిం కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలన అనంతగిరిలో తహసిల్దార్ ఎంపీడీవో పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద క్రైస్తవుల శ్మశాన వాటిక పనుల పరిశీలన మేలచెరువులో రూ.1.5 కోట్లతో నిర్మించే ముస్లిం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన రూ.55 లక్షలతో మేళ్లచెరువు శివాలయం రాజగోపురం పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు అనంతరం హుజూర్నగర్‌లో మినీ స్టేడియం స్థలపరిశీలన మున్సిపాలిటీలో టియుఎఫ్‌డిసి పనులపై సమీక్ష నిర్వహిస్తారు పాలకవీడులో తాసిల్దార్ ఎంపీడీవో పోలీస్ స్టేషన్ల భవనాలకు శంకుస్థాపన చేస్తారు అనంతరం నేరేడుచర్ల మునిసిపాలిటీలో టియుఎఫ్‌డిసి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కూడా పాల్గొననున్నారు.

మున్సిపాలిటీలో అవినీతిపై విచారణ చేపట్టాలి

- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్



నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) వన్‌టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో గత ఐదు సంవత్సరాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని, కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్నారు. మున్సిపాలిటీలో రోజురోజుకు అవినీతి, అక్రమాలు పెరుగుతున్నాయని విమర్శించారు. పట్టణంలో నూతన రోడ్ల నిర్మాణంలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్నారు. మినీ ట్యాంక్ బండ్, బోట్ షికార్, పార్కుల అభివృద్ధి, నర్సరీ, పట్టణ సుందరీ కరుణ పేరుతో కోట్లాది రూపాయలు విచ్చలవిడిగా ఖర్చు చేశారని విమర్శించారు. చేసింది గోరంత అవినీతి పేరుతో వెనుక వేసుకుంది కొండంత అన్నారు. పట్టణంలో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, సత్యం, పుల్లయ్య, లింగయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

9న సీత్లాభవాని పండుగ జరుపుకోవాలి

- సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్

నవతెలంగాణ చివ్వెంల

గిరిజనులు ఘనంగా జరుపుకునే సీత్లా భవాని(దాటుడ్) పండుగను ఈ నెల 9న యావత్ గిరిజనులందరూ జరుపుకోవాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘ సమావేశంలో అయన మాట్లాడుతూ.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు పవిత్రంగా ఉంటాయని అన్నారు. పండుగ సందర్భంగా గిరిజనులు పశువులను అలంకరించడం జరుగుతుందని ఇది పూర్వీకుల నుండి వస్తున్న ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఇది ప్రతి సంవత్సరం పెద్దపుసాల కార్తీ మొదటి వారం లేదా రెండవ మంగళవారం రోజు యావత్ గిరిజనులు అందరూ ఐక్యతను చాటే విధంగా ఈ పండుగను పెద్ద ఎత్తున జరుపుకునే సాంప్రదాయ పండుగ అతి పవిత్రమైనదిగా భావిస్తామని చెప్పారు. ఈ సీత్ల పండుగను యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరూ అత్యంత వైభవంగా జరుపుకుంటారని వెల్లడించారు.

మహిళలు అన్నిరంగాల్లోనూ రాణించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆదిశగా మహిళా శిశు సంక్షేమ అధికారులు తమవంతు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధులశాఖపై జిల్లా అధికారి, సంబంధిత సిడిపివోలు, సఖి సెంటర్ సిబ్బంది, ఐసీపీస్, బీఆర్ బి కోఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు, గర్భిణీ అలాగే బాలింతలకు అందిస్తున్న సేవలు గురించి తెలుసుకున్నారు. జిల్లాలోని మహిళలకు సంబంధించిన సఖి సెంటర్, మహిళా సాధికారత కేంద్రం, బాలరక్ష, వికలాంగుల వయోవృద్ధుల విభాగాలపై సమీక్ష నిర్వహించారు. మహిళ సాధికారత, సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, సిడిపిఓలు, పారిజాత, కిరణ్మయి, శ్రీవాణి, రూప,హేమదేవి, శ్రీజ, డిసిపివో రవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్ కుమార్, సఖి అడ్మిన్ హేమలత, సంకల్ప్ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.

రైతుభరోసా అమలు పట్ల అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం అమలుపై పలు సూచనలు సలహాలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా సహకార సంఘం ఆడిట్ అధికారి పద్మ అన్నారు. మంగళవారం తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు భరోసా అమలుపై సొసైటీ చైర్మెన్ తోగరు సీతారాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ సాగులో లేని భూములకు రైతు భరోసా ఇవ్వరాదని పలువురు రైతుల సూచనలను సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్‌రావు, రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, సంఘం సిఇఒ రాచ కొండ నాగేందర్, కోటయ్య, సొసైటీ డైరెక్టర్‌లు గట్టు ఉపేందర్, మాతంగి సైదమ్మ, సుంకర పిచ్చయ్య, మారం సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతులు వేనేపల్లి వీరబాబు, లక్యా నాయక్ పాల్గొన్నారు.

మునగాల: మండల పరిధిలోని ఆకుపాముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం సంఘం అధ్యక్షులు వల్లపురెడ్డి రామిరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై సంఘ సభ్యుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు. పలువురు రైతుల అభిప్రాయాలను సేకరించి తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ పద్మ, సీఈఓ శ్రీనివాస్, పలువురు సంఘ



డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

చింతలపాలెం: రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణను దొండపాడు పీఏసిఎస్ చైర్మెన్ కలగొట్ల కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో మంగళవారం రైతు భరోసా పథకంపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని గ్రామాల రైతుల నుంచి అభిప్రాయాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, సహకార సీనియర్ ఇన్స్పెక్టర్ షేక్ బడేసాబ్ సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మెన్ నరాల కొండారెడ్డి, ఎంపీటీసీ తోట సంధ్య శేషు, డైరెక్టర్లు మెట్టు నారాయణమ్మ, మధిర కొండారెడ్డి, పోటు మల్లయ్య, అమరారపు కృష్ణమ్మ, కొర్ర హట్య, ఏఈఓ రియాజ్, సెక్రటరీ పసుపులేటి రమేశ్, విజయ్, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంపద వనాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలి

- జెడ్పీ సీఈవో అప్పారావు



నవతెలంగాణ-చివ్వెంల

సంపద వనాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణ అధికారి అప్పారావు పేర్కొన్నారు. చివ్వెంల మండల కేంద్రంలోని సంపద వనాలను ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సంపద వనాలలో నాటిన మొక్కలను సంరక్షించాలని చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాల్లో పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సంపద వనాల ద్వారా సంపద సృష్టి జరగాలని అధికారులకు సూచించారు. కలుపు మొక్కలను తొలగించి సంపద వనాలను సుందరంగా, పరిశుభ్రతగా తీర్చిదిద్దాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో గల కార్యదర్శులు నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు చనిపోకుండా చర్యలు తీసుకోవాలని ఏపీవో, కార్యదర్శులను ఆదేశించారు. సీఈఓ వెంట ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఏపీఓ నాగయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లబ్దిదారులకు 'డబుల్' ఇబ్బందులు

- సౌకర్యాలు లేని డబులు బెడ్‌రూం ఇండ్లు
- కరెంటు, నీటి సౌకర్యాలు లేక తప్పని తిప్పలు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండలంలోని తుమ్మల పెన్ పహడ్, ఏపూర్ గ్రామాలలో డబుల్ బెడ్రూంలలో నివాసం ఉంటున్న వారికి సౌకర్యాలు లేక తిప్పలు తప్పడం లేదు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. తుమ్మల పెన్‌పహాడ్‌లో 50 ఇండ్లు నిర్మించగా గ్రామంలో లబ్దిదారులను ఎంపిక చేయలేదు. ఎప్పుడు ఎంపిక చేస్తారో అని వేచి చూసి ఆలస్యం కావడంతో లబ్దిదారులు స్వయంగా వెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్నారు. కొద్ది రోజుల తర్వాత వారికి కరెంటు మరియు నీటి సౌకర్యాన్ని కల్పించారు.

ఏపూర్ గ్రామంలో 64 ఇండ్ల నిర్మాణం:

గత సంవత్సరం అక్టోబర్‌లో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల అధికారుల సమక్షంలో డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి మంజూరు పత్రాలు ఇవ్వలేదు. కొద్ది రోజులలో ప్రభుత్వం మారడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లి నివాసం ఉంటున్నారు. కానీ వారికి నీరు, విద్యుత్తు సౌకర్యాలు కల్పించలేదు. ప్రతి ఇంటిలోనూ నీటి వసతి కోసం నల్లాలను ఏర్పాటు చేసినారు. నీటిని నిలువ చేసుకోవడానికి నీటి సంపులను నిర్మించారు. పక్కనే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను నిర్మించి ఉన్నప్పటికీ ట్యాంక్ ద్వారా



నీటిని నల్లాల ద్వారా అందించే సౌకర్యం ఉన్నప్పటికీ నీటిని వదలడం లేదు. ప్రతిరోజు బావుల నుండి నీటిని మోసుకొని వచ్చి డ్రమ్ములలో నిల్వ చేసుకొని వారి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఎస్సీ కాలనీ నుండి విద్యుత్‌ను దూరంగా తీగల ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు స్పందించి కరెంటు మరియు నేటి సౌకర్యాలను కల్పించాలని డబల్ బెడ్ రూమ్‌లో నివాసం ఉంటున్న వారు కోరుతున్నారు.

కరెంటు, నీటి సౌకర్యాలు కల్పించాలి: వీరబోయిన మల్లయ్య(డబల్ బెడ్ రూమ్ నివాసి)

మేము గత ఆరు నెలలుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నాము. కరెంటు లేదు, నీటి సౌకర్యము లేదు. నీళ్లను తేవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. దూరం నుండి మోసుకొచ్చి డ్రమ్ములలో నిల్వఉంచి అవసరాలకు ఉపయోగించుకుంటున్నాము. కరెంటు నీటి సౌకర్యాలు కల్పించాలి.

వికలాంగుల సమస్యలపై నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు (3న) కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ నగర్‌లోని ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు, ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్, ఆర్వి, నాగేశ్వరరావు, సత్యం పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ మండల పరిషత్ కార్యాలయంలో పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను మంగళవారం ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డిని ప్రజాప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది సన్మానించగా.. ఎంపీపీ శ్రీనివాస్ మరియు ఎంపీటీసీలను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా పాలకవర్గం మండల పరిధిలో ఎన్నో అభివృద్ధికార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో లావణ్య మండల పరిషత్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి అన్నం శౌరి రెడ్డి కోలపూడి యోహన్ పోతనబోయిన రామ్మూర్తి, నాయకులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన గదులను తొలగించడంలో ఆంతర్యమేంటి ?

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పుస్తక విక్రయ కేంద్రానికి సీజ్ చేసి రెండు రోజులు గడవక ముందే తొలగించడంలో ఆంతర్యం ఏమిటి అని తెలంగాణ విద్యార్థి పరిషత్ స్టేట్ కోఆర్డినేటర్ హరీష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతోపాటు పుస్తకాలను విక్రయిస్తూ సీజ్ చేయబడి రెండు రోజులు గడవక ముందే సీజ్ తొలగించడంలో ఆంతర్య మేమిటో వివరించాలని ఆయన కోరారు. ఈ విషయంపై అధికారులు స్పష్టమైన వివరణతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. ఇందుకు ఎంఈఓ డీఈవో లనుబాధ్యులుగా చేస్తూ సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు నవీన్ వంశీ వేణు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-నూతనకల్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల, అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయంలో పరిశీలించే రికార్డులను తనిఖీ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్షాకాలం సీజన్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం విధిగా అందజేయాలని సూచించారు పాఠశాలల్లో ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకొని మౌలిక సదుపాయాల గురించి అడిగారు తాసిల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

అలాగే.. మద్దిరాల మండలంలో ఆకస్మిక పర్యటన చేసి పలు ప్రభుత్వ, కార్యాలయాలతో పాటు పెర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు. మొదట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందులో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి పెర్టిలైజర్ అండ్ పెర్టిసైడ్ సీడ్స్‌ను తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎరువులు విత్తనాలలోటు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం స్థానిక తహశీలదార్ కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు. ఆయన వెంట డిపిఓ, తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఏంపీఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరువలేనిది

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ శిఖరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేంద్ర మాదిగ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూలై 7న హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ పార్లమెంటులో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జులై 7న హైదరాబాద్లో జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభకు రాష్ట్రం నలుమూలల నుండి మాదిగ జర్నలిస్టులతో పాటు మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వోల్దాస్ ప్రవీణ్ మాదిగ కనుక రవి గుడి పూరి ప్రభాకర్ ఊట్కూరి రవీందర్ రెడ్డి బిక్షం రూథర్ నందిపాటి సైదులు వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | జులై 03, 2024 | www.navatelangana.com

డీసీసీబీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, చౌటుప్పల్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బొడిగె బాలకృష్ణ, కుక్కల నర్సింహా, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్‌గౌడ్, ఊదరి నర్సింహ, పస్తం గంగరామ్, వడ్డగోని నర్సింహాగౌడ్, వీరమల్ల యాదయ్య గౌడ్, దొనకొండ కృష్ణ, అజయ్, నగేశ్ పాల్గొన్నారు.

డాక్టర్ ప్రభాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్‌ను జాతీయ వైద్య దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని, సోమ వారం రాత్రి కలెక్టర్ హనుమంత్ కే.జెండగే శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 35 ఏండ్లుగా గ్రామీణ నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రభాకర్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ యశోద, సీనియర్ రెవెన్యూ జిల్లా అధికారి రావుల మహేందర్‌రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విజయభార్గవ్, ప్రముఖకార్డియో సురాసిక్ సర్జన్ డాక్టర్ గిరిధర్, అనస్తీసియా వైద్యురాలు డాక్టర్ స్నేహ, వివేరా హోటల్స్ యజమాని సద్ది వెంకట్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రెటరీ డాక్టర్ బాలాజీ, డాక్టర్ జయశ్రీ, ఐఎంఏ వైద్యులు, బ్రెడ్‌ప్రాసెస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యర్థాల కంపు

● రోడ్డు పక్కన చికెన్ వ్యర్థాల పడవేత ● దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని చీకటిమామిడి గ్రామంలో చికెన్‌షాప్ యాజమానులు రహదారి పక్కనే వ్యర్థాలను పడేస్తున్నారు.మండలకేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న పెట్రోల్‌బంకు సమీపంలో చికెన్‌వ్యర్థాలను కొంతకాలంగా రోడ్డుపక్కనే వేస్తుండడంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుంది. అటువైపు వెళ్లే ప్రయాణికులు,రైతుల ఇబ్బందిపడుతున్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేస్తున్నప్పటికీ చికెన్‌షాప్ యజమానులు నిర్లక్ష్యంగా రోడ్డుపై పారబోస్తున్నారు.తద్వారా రోగాలు రావడమే కాకుండా రోడ్డుపై కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రయాణం ప్రమాదకంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్య, వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-బొమ్మలరామారం

మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను విస్తరించడమే పల్లె దవాఖానల ఉద్దేశమని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని రామలింగంపల్లిలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.రామలింగంపల్లికి చెందిన యాదవులు రామిలింగంపల్లి గ్రామ పరిధిలో ఉన్న కెమికల్ కంపెనీలు వదులుతున్న విషపదార్థాల వల్ల కలుషితమైన నీరు చెరువులలో కలవడం వల్ల తమ మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని తక్షణమే విచారణ జరిపి విష పదార్థాలను కలుషితమైన నీటిని వదులుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే విచారణ జరిపించి విష పదార్థాలను వదులుతున్న కెమికల్ కంపెనీలపై చర్యలు తీసుకునే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హేర్వ హేమంత్‌రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ యాంజాల కళ, మండల వైద్యాధికారి శ్రావణ్, నాయకులు బొల్లం పల్ల శ్రీనివాస్‌రెడ్డి, మోకుమధుసూదన్‌రెడ్డి,రామిడి రాంరెడ్డి, దేశెట్టి చంద్రశేఖర్, రామిడి శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి, బొబ్బిలి నర్సిరెడ్డి, నేలుట్ల వెంకటేష్, నాగరాజు, రాజేష్ పైలెట్, రాంపల్లి మహేష్‌గౌడ్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, కవిత, సునీత పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసాపై నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రైతు ఇబ్బంది పడకుండా నిజమైన వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామన్నారు.కొండలు, గుట్టలు,వెంచర్‌లు ఉన్నవారికి రైతు భరోసా కాదన్నారు.గతంలో మాదిరిగా రైతు లు ఇబ్బంది పడకుండా రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలను అందేటట్లు చేస్తామన్నారు.రైతును రాజు చేసే ఈ రైతు భరోసా ను దుర్వినియోగం కాకుండా చూస్తామన్నారు.రైతుభరోసా ఎవరికి ఇవ్వాలో రైతులతో



బొమ్మలరామారంలో..

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గౌరవ సీఎంరేవంత్‌రెడ్డి చేపట్టారన్నారు. కృత్రిమ ఎరువులు కాకుండా సేంద్రియ వ్యవసాయపద్ధతుల్లో పంటలు పండించాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి,డాక్టర్ సుధీర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, మోహన్ బాబునాయక్,గిద్దె కరుణాకర్,పీఏసీఎస్ చైర్మెన్ నర్సింహారెడ్డి, వైస్‌చైర్మెన్ కొండ్ర ముత్యాలు, నాయకులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ధనావత్ శంకర్‌నాయక్,చాడ భాస్కర్‌రెడ్డి ,కొమిరిశెట్టి నర్సింహులు, దొనికైనా వెంకటేష్,వంగ నారాయణరెడ్డి,సముద్రాల వెంకటేష్ పాల్గొన్నారు.

30, 31వ తేదీల్లో రామన్నపేటలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ వలిగొండ

ఈనెల 30, 31వ తేదీలలో రామన్నపేటలో నిర్వహించనున్న ఎన్‌పీఆర్డీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి ఉపేందర్ కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ సమావేశం వలిగొండ టౌన్‌లో బర్ల పార్వతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి పదేండ్లు గడిచినా రూ.300 ఇస్తుందన్నారు.వికలాంగులు 300 రూపాయలతో బతికే పరిస్థితి లేదని, ఇది ఎంత దుర్మార్గమన్నారు. అందుకోసం వెంటనే 3000 రూపాయలు పెన్షన్ ఇచ్చి అమలు చేయాలని కోరారు. చిన్న వ్యాపారాల కోసం బ్యాంకుల ద్వారా ఎలాంటి చర్తులు లేకుండా 100శాతం సబ్సిడీతో రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ఏడు నెలలు గడిచినా ఇంతవరకు పెన్షన్ ఇవ్వడం లేదని, ఇప్పటికైనా 6000 రూపాయలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని, అందుకోసం బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రేణుక, మండల కార్యదర్శి కందుల కృష్ణమూర్తి, దయ్యాల సత్తయ్య, ఎదురుగట్ల కొమరమ్మ,ఎదురుగట్ల రవి, బోదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఘనసన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో సోమవారం రాత్రి డాక్టర్స్ డే సందర్భంగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ నాగేంద్ర స్వామి, డాక్టర్ సౌజన్యలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసునూరి వీరేశం, మొరిగాడు చంద్రశేఖర్, ఎండి సలీం, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, కళ్లెపు అడవయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో మంగళవారం గీత వృత్తిలో భాగంగా తాళ్లు ఎక్కుతుండగా గ్రామానికి చెందిన బండిరాజు గౌడ్ (29) జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న గౌడజనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు ఆస్పత్రికి వెళ్లి రాజును పరామర్శించారు.రాజును ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

యువతను పాలక ప్రభుత్వాలు ఆదుకోవాలి

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గ్రామాలలో అనేక మంది యువత ఉపాధి లేక ఉద్యోగాలు లేక ప్రభుత్వాలు ఉద్యోగాల నోటిఫికేషన్ వేయక ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని, వారిని వెంటనే ప్రభుత్వాలు ఆదుకొని స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరాశ మిగిలిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువత పట్ల ఇప్పటికీ ఎలాంటి ఉద్యోగ భద్రత కానీ ఉపాధి కానీ ప్రకటించిన పరిస్థితి లేదన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పల్లెర్ల అంజయ్య, ఆంజనేయులు, యువత పవన్, చందు, వెంకటేష్, నందు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్రకీలకం

● కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి



ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ హనుమంత్ కె జండగే అన్నారు.డాక్టర్ బీసీరాయ్ జన్మదినోత్సవం డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలోని వి కన్వెన్షన్‌లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం ప్రతి ప్రొఫెషన్‌కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ అసలు ఉండవన్నారు.డాక్టర్ గిరిధర్ ప్రసాద్ హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి డిజిటల్ స్క్రీన్ మీద వివరించారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ యశోద, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విజయ్‌భార్గవ్, కార్యదర్శి,డాక్టర్ కృష్ణ చైతన్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, వైస్‌చైర్మెన్ దిడ్డి బాలాజీ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్‌రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ కమిటీ చైర్మెన్ సద్ది వెంకటరెడ్డి, డాక్టర్ స్నేహ శాంతి,డాక్టర్ చల్లా జయశ్రీ,రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్ హమీద్ పాశ, అంజయ్య,రాంబాయి, జంపాల అంజయ్య, ఎస్పి ఉపేందర్, ఎస్పీ స్పందన,బండారు జయశ్రీ,లావణ్య, సిస్టర్ వెంకమ్మ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.

'ఆటస్థలాన్ని ఉపయోగంలోకి తేవాలి'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు అర్బన్ కాలనీలో పాట స్థలం ఉన్న పాఠశాలల్లో పిచ్చి మొక్కలు మొలిశాలయని, వెంటనే క్రీడామైదానాన్ని ఉపయోగంలోకి తేవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో అర్బన్ కాలనీలో సర్వే నిర్వహించి మాట్లాడారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో ఆట స్థలం లేకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పేరుకే క్రీడమైదానాన్ని ఏర్పాటు చేసి క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులను పెట్టకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.గతంలో మున్సిపల్ కార్యాలయం నుండి జేసీబీ ద్వారా శుభ్రం చేయించిన అప్పటి వరకే శుభ్రం చేసి మళ్లీ పట్టించుకునే పరిస్థితిలో మున్సిపల్ అధికారులు లేరన్నారు.స్థానిక కౌన్సిలర్లు ఎన్నికల వరకే కాలనీ యువతను వాడుకొని గెలిచిన తర్వాత కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రియాజ్, పవన్, తరుణ్, బన్నీ,అఖిల్, వెంకటేష్, శ్రీనివాస్, కిషోర్ పాల్గొన్నారు.



రైతుల పక్షాన నిరంతరం నిలబడే పార్టీ కాంగ్రెస్

నవతెలంగాణ-మోత్కూర్

రైతుల పక్షాన నిరంతరం నిలబడే పార్టీ కాంగ్రెస్ అని, రైతులను అన్ని విధాలా ఆదుకునేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసాముల అన్నారు. రైతు భరోసా స్కీంపై మోత్కూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరులో సమావేశం నిర్వహించి రైతుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు అందించేందుకు విధి విధానాలు ఖరారు చేయకుండా ప్రజల సొమ్మును లూటీ చేసిందని విమర్శించారు.



నేడు ప్రజా ప్రభుత్వంలో రైతుల అభిప్రాయాలను సేకరించి అర్హులైన రైతులకే రైతు భరోసా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు. పది ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, గతంలో సబ్సిడీపై పనిముట్లు, వంపుసెట్లు, ఎరువులు ఇచ్చేవారని, గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో వాటన్నింటికి కోత పెట్టిందన్నారు. ఎలాంటి నిబంధన లేకుండా వది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని, ఉపాధి హామీని అనుసంధానం చేయాలని, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని సమావేశానికి హాజరైన రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సింగిల్‌విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీవో నాగమణి, ఆడిటర్ శైలజ, సంఘం సీఈఓ కె. వరలక్ష్మీ, డైరెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీనర్సింహారెడ్డి, పురుగుల మల్లయ్య, కాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య బుశిపాక సుజాత, కారుపోతుల ముత్తయ్య, ఆకుల వెంకటేశ్వర్లు,రైతులు, పార్టీల నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, గోరుపల్లి సంతోష్‌రెడ్డి, యానాల దామోదర్‌రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, బొల్లు యాదగిరి, రాంపాక నాగయ్య, పోచం సోమయ్య, టి.సోమిరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, అన్నెపు వెంకట్, అంజయ్య, మల్లారెడ్డి, ఎల్.వేణు, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా బ్లీచింగ్ ఫినాయిల్ పిచికారీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



వారం ,పది రోజుల నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆలేరు మున్సిపల్‌లోని పలు వార్డులలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న కారణంగా విష జ్వరాలు ప్రబలకుండా బ్లీచింగ్ ఫినాయిల్ పిచికారి చేయాలని ఆలేరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డ్రయినేజీలలో దోమలు చేరి డెంగ్యూ, మలేరియా టైఫైడ్, మెదడువాపు,సైనస్ తదితరుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత అధికారులకు నాలుగు నెలల నుండి పలు మార్లు చెప్పిన పాటించుకోకుండా, మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా బ్లీచింగ్ కానీ, పినాయిల్ కానీ చల్ల కుండా చోద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో మున్సిపల్ కమీషనర్ చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మీడియా ద్వారా ఆలేరు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నామని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మిని నవతెలంగాణ వివరణ కోరగా డ్రయినేజీ నిర్మూలన చర్యలు తీసుకుంటున్నామని, వార్డ్ బై వార్డుగా విష జ్వరాలు, ఇతర అంటు వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు డ్రయినేజీ బ్లీచింగ్, ఫినాయిల్ పిచికారి చేస్తామని తెలియజేశారు. పారిశుధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామన్నారు. సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకురావాలని, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ ఇతర కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యుల సహకారంతో ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు.

స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని రైతు సంఘం మండల అధ్యక్షులు పిక్క గణేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, రైతులకు ప్రతి పంట గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా, రైతు భరోసా రైతులకు ఇస్తామని హామీ ఇచ్చిందని, రైతు భరోసాని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రైతులకు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అనుసంధానం చేయాలని కోరారు . అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు ఉచితంగా అందజేయలని కోరారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపట్టి వెంకటేష్, రైతుసంఘం మండలకార్యదర్శి సుదగాని సత్యరాజయ్య, నాయకులు నల్లమాస తులసయ్య రైతు సంఘం సభ్యులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ నగేష్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ఆలేరు జెడ్పీటీసీగా పదవికాలం ముగిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐదేండ్లుగా నుండి జెడ్పీటీసీగా, జెడ్పీ ఫ్లోర్‌లీడర్‌గా ప్రజలకు విశేషమైన సేవలు చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు శక్తివంచనలేకుండా విజయవంతంగా పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌గౌస్, కాంగ్రెస్ నియోజకవర్గ యువజన నాయకులు పల్లె సంతోష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,ఎండి రసూల్ పాల్గొన్నారు.

తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోమటి మత్స్యగిరి

నవతెలంగాణ-మోత్కూర్

తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కోమటి మత్స్యగిరి ని నియమిస్తూ, మంగళవారం తెలంగాణ గ్రంథాలయ వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముదుగంటి సుధాకర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కూరు శాఖా గ్రంథాలయం డైరెక్టర్‌గా 7 సంవత్సరాలు, చైర్మెన్‌గా 9 సంవత్సరాలుగా గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషి,మోత్కూరు శాఖా గ్రంథాలయానికి కవులు,రచయితలు,ఉద్యోగులు,ఉన్నతాధికారులు ఐ ఇతర దాతల సహకారంతో సేకరించిన 13 వేల పుస్తకాల సేకరణ ఇతర గ్రంథాలయాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. తన కృషికి గుర్తింపుగా తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారన్నారు.

ర్యాకల శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్‌కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు మాట్లాడుతూ ర్యాకల శ్రీనివాస్ ప్రజాసేవ చేయడం వలన తన సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, మాజీ సింగల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్‌గౌడ్, పార్టీపట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, నాయకులు కేశపట్నం రమేష్, కంచి మల్లయ్య, సందెల సుధాకర్, సిల్వేరు ఏసు, పుట్ట వీరేశం, చుక్కల శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల విద్యార్థులు వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఎస్సీ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, షెడ్యూల్ కులాల వసతి గృహం అధికారి సుక్క ఆనంద్ తెలిపారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో 47 సీట్లు ఖాళీలు ఉన్నాయని చెప్పారు.అర్హులైన విద్యార్థులు కులం , ఆదాయం, ఆధార్ కార్డు ,రెండు పాస్‌పోర్ట్ ఫొటోలతో జూలై 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.నోట్‌బుక్స్, బ్యాగులు, స్వెటర్స్,షూస్, బెడ్‌షీట్‌కార్పెట్స్, ప్లేట్లు,గ్లాసులు వంటి ఉచిత సౌకర్యాలు కలవన్నారు.

శిథిలావస్థలో పీఏసీఎస్ భవనం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) భవనం శిథిలావస్థకు చేరింది.ఈ భవనాన్ని 1986లో అప్పటి ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో నిర్మించింది.1986 డిసెంబర్ 14న అప్పటి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కుందూరు జానారెడ్డి,నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఈ భవనాన్ని నిర్మించి సుమారుగా 40 ఏండ్లు కావొస్తుంది.భవనం పై కప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు లీకవుతుంది.కంప్యూటర్లు, ముఖ్యమైన డాక్యుమెంట్లు తడిసిపోతున్నట్లు తెలిసింది.



నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

నారాయణపురం పీఏసీఎస్ చైర్మెన్-జక్కిడి జంగారెడ్డి

పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.40 ఏండ్ల కిందట నిర్మించిన సంఘ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.వర్షం వచ్చినప్పుడల్లా ఇబ్బందులు పడుతున్నాం.వర్షపునీటికి కంప్యూటర్లు,ముఖ్యమైన పేపర్లు తడిసి ముద్దవుతున్నాయి.వెంటనే నూతన భవన నిర్మాణానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేయించి నిధులు మంజూరు చేయాలి.

అధికారుల భాగస్వామ్యం మరువలేనిది

● జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా అభివద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షుల ఐదేండ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల అభివద్ధి, సమస్యల పట్ల ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో విశేష కషి చేశారని, జిల్లా అభివద్ధిలో అందరి సహకారం మరువలేనిదని తెలుపుతూ స్థానిక సంస్థలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.శాసనమండలి సభ్యులు సి.హెచ్. నవీన్ కుమార్ మాట్లాడుతూగెలిపించిన ప్రజలే నాయకులను తిరిగి వాపస్ రప్పించే రైట్ టూ రీకాల్ వ్యవస్థ రావాలన్నారు. ప్రజల అభిమానం పొందితే తిరిగి ఎన్నిక కావచ్చున్నారు, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలను బలపేతం చేయడానికి మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందన్నారు.గత ఐదేండ్లకాలంలో గ్రామాల అభివద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు బాగా కషి చేసినందుకు అభినందనలు తెలుపుతున్నానని తెలిపారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.శోభారాణి మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో 17 జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశాలు, 21 వివిధ స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరిగాయన్నారు.ఐదేండ్లలో మొత్తం రూ. 1837.63 లక్షలు మంజూరయ్యాయన్నారు.మండల పరిషత్ వాటా నిధుల కింద రూ. 1531.59 లక్షలు మంజూరు కాబడి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.జెడ్పీ వైస్‌చైర్మెన్ బికూనాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులందరూ మాట్లాడుతూ ఈ ఐదేండ్లలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను, అనుభవాలను వివరించారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యలను సన్మానించారు.

ప్రభుత్వాస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీచేయాలి

● ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రభుత్వాస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు.మంగళవారం ఆ సంఘం పిలుపుమేరకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని సందర్శించి, సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా రామేశ్వరి మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాసంఘం జిల్లా కమిటీ నాయకురాళ్లు బత్తుల జయమ్మ, దొడ్ల ఆండాలు, మున్సిపల్ కార్యదర్శి అర్షియాబేగం, చింతకింది శారద, పంతంగి శోభారాణి, సురేఖ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి బంద్ తప్పదు

నవతెలంగాణ-రామన్నపేట

విద్యా రంగ సమస్యల పరిష్కారంలో పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జూలై 4న విద్యాసంస్థల బంద్ తప్పడం లేదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో నిర్వహించన సమావేశంలో ఆయన మాట్లాడారు.మాట్లాడుతూ జూలై 4న నిర్వహించే విద్యా సంస్థల రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బుంగమడ్ల శివ, పిల్లి కార్తిక్, దాసరి కార్తిక్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జులై 03, 2024 | www.navatelangana.com

7న కల్వకుంటలో సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయి శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మునుగోడు

ఈనెల 7న మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించే సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడుదాం ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , జీఎం పీస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, యాసరాణి శీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, జేరిపోతుల ధనంజయ గౌడ్, హనుమయ్య, జి నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో జరగనున్న రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ప్రత్యేక రాష్ట్రం తోటే బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాక ఏర్పడ్డ ప్రభుత్వంలో బీసీలకు జనాభా ప్రకారం రాజకీయ పదవులు దక్కలేదన్నారు.రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారం స్థాపించాలన్న కీలకమైన ఓటు బ్యాంకు బీసీలే అని అన్నారు త్వరలో కాంగ్రెస్ పార్టీ నూతన మంత్రివర్గ విస్తరణలో బీసీలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, హరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



హైవే వేశారు.. సర్వీస్ రోడ్ మారిచారు..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణ పరిధిలోని ఎల్లమ్మ గుడి వద్దఉన్న హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన చేపట్టిన సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా విడిచిపెట్టిన సర్వీస్ రోడ్లను ప్రారంభించాలని నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని స్వర్ణగిరి , ఎల్లమ్మ ఆలయం వద్ద హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల ఈ రోడ్డులో ఉన్న దేవస్థానానికి ప్రతిరోజు వేలాదిమంది భక్తులు రాకపోకలు వస్తుండగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పాటు అనేక ప్రమాదాలకు నిలయంగా మారి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గతంలో హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లను విడిచిపెట్టారన్నారు.రైల్వే బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్లు వేయబడ్డాయని తెలిపారు.ప్రధాన రహదారి వెంట ఉన్న గ్రామాలకు సర్వీసు రోడ్లు ఉండాలన్న నిబంధనలు పాటించలేదన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను కేంద్ర ప్రభుత్వ మంత్రులు పరిశీలన చేసి నిధులను కేటాయించి సర్వీస్ రోడ్లను నిర్మాణం చేయాలని కోరారు. స్వర్ణ గిరి ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు దాటడానికి హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,వనంరాజు, వల్దాఅంజయ్య, పట్టణ నాయకులు పర్వతి బాలకృష్ణ, లావుడియా రాజు, చింతలశివ,కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.



భువనగిరిలో...

మూలమలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేక అనేక ప్రమాదాలు జరిగాయని,హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి, నాయకులు ఫాలోజు శంకరాచారి,కందుల బాలయ్య,అశోక్ నరసయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





చౌటుప్పల్‌లో...

రేషన్ కార్డులు,నూతన పెన్షన్లను మంజూరు చేయాలి

వలిగొండ : రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ కార్డులను, 60 ఏండ్లు నిండిన వృద్ధులందరికీ నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మండలంలోని దాసిరెడ్డిగూడెంలో రెండోరోజు పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసిరెడ్డిగూడెం నుండి రేపాకుకు వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టులు వర్షాకాలం సమయంలో నీరు చేరడం వల్ల ఆరోడ్డు మార్గంలో వెళ్లే రేపాక,కంచనపల్లి గ్రామాల ప్రజలకు,ప్రయాణికులు ప్రయాణం చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.వెంటనే రెండు కల్వర్టుల స్థానంలో బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామంలో కొత్త కాలనీలో ఉన్న ఎస్సీ కాలనీలో ఓపెన్‌డ్రయినేజీ వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఓపెన్‌డ్రయినేజీని అండర్‌గ్రౌండ్ డ్రయినేజీగా మార్చాలని డిమాండ్ చేశారు దాసిరెడ్డిగూడెం నుండి వలిగొండకు వచ్చే మార్గంలో

బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) పోరుబాట

నల్లగొండడెస్క్:గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మద్దెపురం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు పోరాడి సాధించుకున్న బస్సు సౌకర్యం మూన్నాల్ల ముచ్చటగానే మిగిలి పోయిందన్నారు.2019 కరోనా మహమ్మారి కారణంతో నిలిపివేసిన ఆర్టీసి యాదగిరిగుట్ట డిపో అధికారులు మూడున్నరేండ్లవుతున్నప్పటికీ పునరుద్ధరించ లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం గ్రామ ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిందన్నారు.గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు,గర్భిణీ స్త్రీలు,వృద్ధులు, వికలాంగులు,మహిళలు నూనెగూడెం నుండి గుండాల మండల కేంద్రానికి రెండు కిలోమీటర్లు,సీతారాంపురం స్టేజి వద్దకు నాలుగు కిలోమీటర్లు దూరం కాలినడకన ప్రయాణించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య వెంటనే జోక్యం చేసుకొని నూనెగూడెం నుండి ఉప్పల్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తూనం సైదులు,నర్సయ్య, అనసూర్య,తొట్ల రమేష్,అండెం యాదిరెడ్డి, అంజిరెడ్డి,మచ్చ రామచంద్రయ్య, రాంరెడ్డి,నాగరాజు,యాదగిరి పాల్గొన్నారు.

నేషనల్ హైవేపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ దగ్గర హైదరాబాదు- వరంగల్ జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం తక్షణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం నుండి పెంచికలపహాడ్, కృష్ణాపురం గ్రామాలతో పాటు మూడు మండలాలు 24 గ్రామాలకు వెల్లెడానికి ఉన్న రోడ్డు జాతీయ రహదారి దాటడానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్ళు తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ భువనగిరితో పాటు వలిగొండ, ఆత్మకూరు మండలాలలోని 24 గ్రామాల ప్రజలు అవసరాల కోసం భువనగికి, హైదరాబాద్ కు వివిధ గ్రామాలకు వేలాదిమంది రైతులు, విద్యార్థులు, కార్మికులు, వృత్తిదారులు రాకపోకలు ప్రయాణం కొనసాగిస్తుంటారన్నారు. భువనగిరి ఐటీఐ దగ్గర రోడ్డు దాటే సందర్భంలో అండర్ పాస్ లేకపోవడం వల్ల ఇప్పటికి 100 మంది పైగా యాక్సిడెంట్స్ ద్వారా ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు.వందలాదిమంది కాళ్ళ చేతులు విరిగి శత గాత్రులుగా



గుండాలలో...

మారారని ఆవేదన వెలిబుచ్చారు. రోడ్డు వేసినాడే నేషనల్ హైవే దాటడానికి తమ గ్రామాలకు పోయి రావడానికి ఇక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయవలసిన అవసరం, ఏర్పాటు చేయించే బాధ్యత ఆనాడు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, నాయకులు వడ్డబోయిన వెంకటేష్, గుండెబోయిన దానయ్య, గ్రామప్రజలు సిరికొండ కృష్ణ, సిలువేరు రాజు, భువనగిరి నర్సింహ, బసాని కృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

మోత్కూర్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, పైళ్ల యాదిరెడ్డి మాట్లాడుతూ వివిధ పనులపై ప్రజలు కార్యాలయానికి వచ్చి గంటలకొద్ది నిరీక్షిస్తున్నా, అధికారులు సమయానికి కార్యాలయానికి రాకపోడంతో ప్రజలకు



భువనగిరిలో...



వలిగొండలో....

ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కార్యాలయానికి వస్తారా? రారా అనే విషయం తెలుసుకునేందుకు ఫోన్ చేస్తే లిఫ్టు చేయకపోవడంతో సాయంత్రం వరకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో విధులకు హాజరై, అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేయాల్సిన ఉన్నా, అదేది పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా రావడం మూలంగా, చదువుకునే పిల్లలు ప్రజలు, గంటల తరబడి కార్యాయం ముందు నిరీక్షిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, కందుకూరి నర్సింహ, మాంద్ర చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డు సమస్యలు పరిష్కరించాలిః సీపీఐ(ఎం)

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని 15వ వార్డులోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా డిమాండ్‌చేశారు. ఆ వార్డులోని సమస్యలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో మురికికాల్వ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ డ్రయినేజీ నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. మురుగునీరు గుంతలాగా మారి పందులు, దోమలు, పాములు విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, వార్డు శాఖ కార్యదర్శి చీకూరి ఈదయ్య, మొగుదాల రాములు, కొంగరి కనకయ్య నాయకులు దాసరి శివ, ప్రకాశ్, బడేటి చంద్రయ్య, స్వామి, ఎమ్‌డి.ఇమామ్, దాసరి బక్కయ్య, వసంత, లింగమ్మ, లక్ష్మమ్మ ఉత్తరమ్మ పాల్గొన్నారు.



అధ్యాపకులు అధ్యయనం నైపుణ్యాల పెంపు దృష్టి సారించాలి

- రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అధ్యాపకులు అధ్యయనం నైపుణ్యాల పెంపు దృష్టి సారించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి. పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ , ఎడ్యునెట్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యాపకుల ఐదు రోజుల శిక్షణా తరగతులను ఆయన ఓఎస్‌డీ టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి , టాస్క్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నైపుణ్యాల పెంపు పై దృష్టి సారించాలన్నారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్.సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య రేఖ, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, జయంతి, శ్రీ దుర్గాప్రసాద్, టాస్క్ అధికారులుజి సుధీర్ ,సుమిత్ సునీల్, పవన్ , తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐఐటీ బొంబాయిలో సీటు సాధించిన కుంచెం శివ కు సిహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని యాదగిరి పల్లి గ్రామానికి చెందిన శివ జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షలో ఐ ఐ టి లో ఓబీసీ కేటగిరీలో 24 ర్యాంకు సాధించారు. తల్లిదండ్రులు లేకపోయినా చదువులో రాణించిన శివకు ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉండటంతో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వ్యక్తి అయిన శివ బాంబే ఐఐటీలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ళ పిఏసిఎస్ చైర్మెన్ పాదూరి సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, గార్లపాటి సతీష్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు నాగేందర్ ఆంజనేయులు, అంజయ్య, రవి, ఎల్లయ్య గోపి, శేఖర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, నాగేందర్ బాబు, ఉపేందర్, అశోక్, హనుమంతు, సత్యం, వెంకన్న,మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు

నవతెలంగాణ- మిర్యాలగూడ

రైతులకు కనీసం మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఢిల్లీ రైతన్న ఉద్యమం జరిగిందని చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కొడుకు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులురవి నాయక్, డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, పరశురాములు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, రొంది శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధనా, పగిడోజు రామ్మూర్తి, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి జాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.మంగళవారం చండూరులో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీకార్పొరేట్ శక్తుల ఎజెండా అమలుపరుస్తూ,ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా కుదిపి వేస్తున్న నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నూతనంగా పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం కోసం, దేశాభివృద్ధి ధ్యేయంగా ఉండాలన్నారు. కార్మిక,కర్షక హక్కుల కోసం నిరంతరంపనిచేసే విధంగా ఆందోళన,పోరాటాలు రూపొందిం చనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు భూమిలేని పేదలకురూ.12వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఆ పార్టీ మండల నాయకులు కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, రవి, వెంకన్న, స్వామితదితరులు పాల్గొన్నారు.





మండల పాలకవర్గానికి ఘనసన్మానం

నవతెలంగాణ- నకిరేకల్

త్వరలో పదవీ కాలం పూర్తి కాబోతున్న నేపథ్యంలో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించారు. తొలుత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులు, రేకుల షెడ్డును ప్రారంభించారు. ఆ తర్వాత మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసిన ఎంపీపీ శ్రీదేవిని, ఎంపీటీసీలు దాసరి వీరార్జున్ రెడ్డి, లోడే సాగర్, గాధగోని శ్రీలత, ఇమ్మడపాక లక్ష్మీ, సామ మల్లమ్మ, ఎస్ కే యాస్మిన్, బోయిల కిషోర్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, పిఏ సీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువులకు హద్దులు ఏర్పాటు చేయండి

- మండల సర్వసభ్య సమావేశంలో ఐబీ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలో ఉన్న 59 చెరువులకు హద్దులు ఏర్పాటు చేసి హద్దు చుట్టూ జెసిబి తో పక్క పక్కనే రెండు మూడు భాగాలుగా తవ్వి తాటి, ఈత మొక్కలు నాటాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఐబి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐబి అధికారి పాండు మాట్లాడుతూ మండలంలోని చెరువుల గురించి వివరిస్తుండగా చెరువులు ఆక్రమణకు గురవుతుంటే అధికారులుగా మీరేం చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దానికి సమాధానం చెబుతూ ఆక్రమణకు గురైన కొన్ని చెరువులపై ఫిర్యాదులు వస్తే కేసులు పెట్టామని వివరించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులకు హద్దులు ఏర్పాటు చేసి మొక్కలు నాటితే ఆక్రమణకు గురి కావన్నారు ఒకవేళ ఆక్రమణకు గురైన కూడా వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు పశు వైద్యశాల వైద్యాధికారి మహిపాల్ రెడ్డి శాఖ పరంగా నిర్వహిస్తున్న వాటి గురించి వివరిస్తుండగా పట్టణంలో ఉన్న పశు వైద్యశాల భవనాన్ని కూల్చిన సమయంలో ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారా.. నిర్మాణం కోసం నిధులు కేటాయించారన్న వివరాలు కావాలన్నారు. ఆ విషయాలు తమకు తెలియవని ఎమ్మెల్యే కు తెలుపగా సంబంధిత అధికారిని అడిగి తెలుసుకుని వివరాలు చెప్పాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తున్నారా.. లేదా.. అన్న విషయాలు చెప్పాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ శాఖ వివరాలు ఏ ఈ ఓ హిదయతులా వివరిస్తుండగా మండల వ్యవసాయ అధికారి ఎక్కడ అని ప్రశ్నించారు. అనారోగ్యంతో గత రెండు రోజులుగా సెలవులో ఉన్నారని ఏఈఓ సమాధానం ఇచ్చారు. ప్రత్యేక రివ్యూలో వ్యవసాయ శాఖ గురించి చర్చిస్తామని చెప్పడంతో ఏఈఓ వెనుదిరిగారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు జాన్ శాస్త్రి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు కాసింఖాన్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జులై 03, 2024 | www.navatelangana.com

పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి

నవ తెలంగాణ -నకిరేకల్



పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి ఎల్‌ఓసీ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లో నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08 వ వార్డు కు ఎస్.కె. బిజానీ కుమార్తె హసీన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఆసుపత్రిలో జాయిన్ జాయిన్ అయింది. సీఎం ఆర్ ఎఫ్ ఎల్‌ఓసీ కోసం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కి మంజూరు చేయవలసిందిగా కోరడంతో చికిత్స నిమిత్తం రూ. 1.80 లక్షలు కాపీ ను మంగళవారం పట్టణంలోని పన్నాలగూడెం నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి శిక్షణా కరపత్రాలు విడుదల

నవతెలంగాణ- నకిరేకల్



ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రాలను మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ నకిరేకల్ లో జిల్లా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ శిక్షణ తరగతులకు హాజరవుతురన్నారు. ఈ శిక్షణ తరగతులలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపైన శాస్త్రీయ విద్యా విధానాన్ని వక్రీకరిస్తున్న ప్రభుత్వాలపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు- సవాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమలు రూపొందించేదుకు ఉపయోగపడే ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ కార్యదర్శి రవీందర్, యుటిఎఫ్ ఉపాధ్యాయులు శ్రీను, రవి, విజయ, నవీన్ పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు



- దేవరకొండ అడ్డా బాలు నాయక్
- నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదినం సందర్భంగా...

నవ తెలంగాణ -దేవరకొండ

అభివృద్ధికి పెట్టింది పేరు నేనావత్ బాలు నాయక్ . ఆయన ఏ పదవిలో ఉన్న అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయం. నిస్వార్థ రాజకీయాలను కొనసాగిస్తూ నిజాయితీగా ముందుకు వెళ్లడంలో ఆయనకు ఆయనే సాటి. విద్యార్థి దశలోని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ పని చేశారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తూ మండలం ప్రజా పరిషత్ ఎన్నికలలో ఎంపీటీసీగా ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయాడు. ఓడిపోయానని కుంగిపోకుండా కాంగ్రెస్ జెండా పట్టి పార్టీ కోసం పని చేస్తూ ఏకంగా జెడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పని చేశారు. 2009లో జరిగిన శాసనసభ ఎన్నికలలో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పొందారు. ప్రజా సమస్యల పరిష్కారం లోను అభివృద్ధి చేయడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయం. కార్యకర్తకు కష్టం వచ్చిందంటే పిలిస్తే పలికే నేత బాలు నాయక్...

దేవరకొండ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో నూ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు . గత పది సంవత్సరాలుగా వర్గంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రారంభించిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులను చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన ఎస్ఎల్బీసీ పనులను పూర్తిచేసి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు, నక్కలగండి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగు తాగు నీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్లను వేయనున్నట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. నన్ను నమ్మిన ప్రజలను కాపాడుకుంటూ నియోజకవర్గం అభివృద్ధి కృషి చేస్తానన్నారు. గడిచిన 6 నెలలలో వర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.

వరప్రదాయిని డిండి ప్రాజెక్టు

నవతెలంగాణ-డిండి



డిండి ప్రాజెక్టు కృష్ణానది కి ఉపనది దుందుభినదిపై నిర్మించబడింది. నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల సరిహద్దులో శ్రీశైలం - హైదరాబాద్ హైవే పై దేవరకొండ, అచ్చంపేట పాత తాలూకా ,డిండి, ఉప్పునుంతల మండలాల సరిహద్దులో గుండ్లపల్లి గ్రామంవద్ద ఉన్నది. ఈ ప్రాజెక్టును 1940లో ప్రారంభించి 1947 సంవత్సరములో (7 సంవత్సరాలలో) పూర్తి చేశారు. ఇది మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టుగా నాటి నిజాం ప్రభుత్వము రూ.34.36 లక్షలతో కాంట్రాక్టర్ ఖాజాఅజీమొద్దీన్ సమక్షంలో నిర్మాణం చేయటం జరిగింది. 12,835 ఎకరాలకు నీరు అందించేందుకు 33 అడుగులు ఎత్తుతో, 2.4 టిఎంసిల సామర్థంతో వర్షాధారపు ప్రాజెక్టును రూపకల్పన చేశారు. కాలక్రమంగా రైతులు తమ పొలాలను ఎత్తు పల్లములను చదునుచేయటం వల్ల సుమారు 5000 ఎకరాల భూమి సాగులోనికి వచ్చింది. దుందుభి నది మహబూబ్‌నగర్ జిల్లా పురుసంపల్లి వద్ద ప్రారంభమై మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ జిల్లాల గుండా ప్రవహించి నాగార్జునసాగర్ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. వర్షాధారంపై ఆధారపడి ఉన్నందున ప్రాజెక్టు 2 లేక 3 సంవత్సరాలకు ఒకమారు నిండి పంటలు పండేవి. నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాలలో ఫ్లోరైడ్ నివారించేందుకు, సాగు, త్రాగు నీరు అందించేందుకు 1997లో 6.31 కోట్ల వ్యయంతో డిండి ఎత్తిపోతల పథకం ప్రారంభించి డిండి ప్రాజెక్టు ఆనకట్టను 3 అడుగులు ఎత్తు పెంచి 36 అడుగులు చేశారు. రెండు నియోజకవర్గాలలో 5 రిజర్వాయర్లు . 6500 కోట్లతో నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకొంది. సింగరాజుపల్లి, చింతపల్లి, గొట్టిముక్కల, శివన్నగూడెం, క్రిష్టరాయంపల్లిల వద్ద రిజర్వాయర్లు నిర్మించి రెండు నియోజకవర్గంలో 3.50 లక్షల ఎకరాలలో సాగు నీరు అందించేందుకు పనులు ప్రారంభించారు.

సింగరాజుంపల్లి రిజర్వాయర్ : ఈ రిజర్వాయర్ డిండి ప్రాజెక్టుకు 8 కిలోమీటర్ల దూరంలో సింగరాజుపల్లి గ్రామం వద్ద 702 ఎకరాల భూ విస్తీర్ణంలో 0.81 టి.ఎం.సీల నీటి సామర్థంతో 13000 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు నిర్మాణం చేపట్టినారు. గొట్టిముక్కల రిజర్వాయర్ : ఈ రిజర్వాయర్ డిండి ప్రాజెక్టుకు 32 కిలోమీటర్ల దూరంలో గొట్టిముక్కల గ్రామం వద్ద నిర్మాణం చేపట్టారు. దీనిని 1907 ఎకరాల భూమి విస్తీర్ణంలో 1.84 టి.ఎం.సిల నీటి సామర్థంతో 2800 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్మాణం పనులు జరుగుతున్నవి.

చింతపల్లి రిజర్వాయర్ : చింతపల్లి రిజర్వాయర్ డిండి ప్రాజెక్టుకు 40 కిలోమీటర్ల దూరంలో చింతపల్లి గ్రామం వద్ద నిర్మిస్తున్నారు. ఈ రిజర్వాయర్ 1538 ఎకరాల భూమి విస్తీర్ణంలో 0.91 టిఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం పూనుకొంది. దీని ద్వారా 15000 ఎకరాల భూమికి సాగునీరు అందించనున్నారు.

క్రిష్టరాయినిపల్లి రిజర్వాయర్ : క్రిష్టరాయినిపల్లి రిజర్వాయర్ డిండి ప్రాజెక్టుకు 51 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ రిజర్వాయర్‌ను 1903 ఎకరాల విస్తీర్ణంలో 5.69 టిఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మాణం పనులు చేపడుతున్నారు. దీనివల్ల లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది.

శివన్నగూడెం రిజర్వాయర్ : ఈ రిజర్వాయర్ డిండి రిజర్వాయర్‌కు 59 కిలోమీటర్ల దూరంలో శివన్నగూడెం వద్ద నిర్మాణం చేస్తున్నారు. ఈ రిజర్వాయర్‌ను సుమారు 2000 ఎకరాల విస్తీర్ణంలో 11.96 టిఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా 1,55,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టారు.

ఇటీవల వర్షాకాల పంటకు డిండి ప్రాజెక్టు నుండి తేది 28 జూన్ 2024న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, నీటిపారులశాఖ అధికారి శ్రీధర్‌రావు లు నీటిని విడుదల చేశారు. నీరు వదలటం వల్ల రైతులు పొలం పనులలో నిమగ్నమయ్యారు.

బాలునాయక్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎంపీటీసీ ఉప్ప శ్రీశైలం

నవతెలంగాణ- చింతపల్లి



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ద్వారానే దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం లో నక్కలగండి ప్రాజెక్టును కుర్చీ వేసుకొని ప్రాజెక్టు పూర్తి చేస్తారని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు దాని ఊసే లేదని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి కాలేదని రైతు ప్రభుత్వం అని చెప్పిన అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో తమ కుటుంబమే అభివృద్ధి చెందిందని, ఓడిపోయిన భ్రమలో నాయకులు ఇంకా పరిపాలనలోనే ఉన్నామని బ్రమ పడుతున్నారని వారన్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని నియోజకవర్గాలలో భాగంగా వెనుకబడ్డ నియోజకవర్గం అని బాలునాయక్ మంత్రి పదవి ఇచ్చి వెనుకబడ్డ ప్రాంతమని అభివృద్ధి చేసే దిశగా గా చూడాలన్నారు. బాలునాయక్ ద్వారానే అన్ని గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని వారన్నారు. గత మూడు దఫాలుగా దేవరకొండ నియోజకవర్గం నుండి గెలుపొంది ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి నేనావత్ బాల్ నాయక్ అని, రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వరిస్తుందనిఅన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో ధరణి పేరుతో భూములు లాక్కొని కబ్జా చేసి కోట్లు దండుకున్నారన్నారు. బుధన్ భూములు లావణ్య పట్టాలు కూడా ఎక్కడపడితే అక్కడ బై నెంబర్ లేసి బినామీల పేర్ల పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. రైతులకు భూమాత ద్వారా సరైన న్యాయం జరుగుతుందని ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడద్దన్నారు.

బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ -దేవరకొండ




దేవరకొండ నియోజకవర్గం లో గిరిజనులు బడుగు బలహీన వర్గాలు అధికంగా ఉన్నందున త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని చందంపేట మండల కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు పోలగోని వెంకన్న గౌడ్ కోరారు. జిల్లా ప్రజలకు సాగు, తాగునీరు పూర్తిస్థాయిలో అందాలంటే ఎస్ ఎల్ బి సి, డిండి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తి చేయాలంటే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు .తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగలకు చెందిన వారికి మంత్రి పదవి లేనందున బాలునాయకు గిరిజన కోటాలో కేటాయించాలన్నారు .లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రివర్గ విస్తరణ లో చోటు కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు ఆశ తో ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్న బాలు నాయక్ మంత్రివర్గములోనికి తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ జెడ్పిటిసి , మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్ ,రెండవసారి ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రజల అభిమానానికి చేరుకున్నారన్నారు .ప్రజల సమస్యలపై అవగాహన ఉండి, ఎంతో అనుభవం కలిగిన ప్రజా నాయకుడు బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. జిల్లాలో గిరిజన ప్రాంతమైన దేవరకొండలో 1978లో అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన రవీంద్ర నాయక్ కు మంత్రి పదవి ఇచ్చారన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు గిరిజనులకు ఏ పార్టీ గెలిచినా మంత్రి పదవి రాలేదన్నారు .అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇచ్చిందని, ప్రస్తుతం కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఈ ప్రాంతం నుండి గెలుపొందిన ప్రజా ఆశాజ్యోతి, ప్రజా నాయకుడు బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలు మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

కృష్ణా పరివాహకంలో ఏకో టూరిజం పార్క్

- వైజాగ్ కాలనీలో 17 ఎకరాల్లో నిర్మాణాలు

నవతెలంగాణ -దేవరకొండ



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని నేరేడు గోము మండలం కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న వైజాగ్ కాలనీలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏకో టూరిజం పార్కును ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ టూరిజం ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో వైజాగ్ కాలనీలో సంవత్సరం క్రితం ఏకో టూరిజం పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులు మొదలయ్యాయి. వైజాగ్ కాలనీలో పి పి పి కాంట్రాక్టు కంపెనీ ఆధ్వర్యంలో రూ.3.60 కోట్లతో17 ఎకరాల భూమిలో ఏకో టూరిజం పనులు చేపట్టనున్నారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ పరిసరాల్లో ఈ పనులు జరగనుండడంతో ఆ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చంద నుంది. ఇప్పటికీ హైదరాబాద్ తో పాటు సమీపంలోని వివిధ జిల్లాలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైజాగ్ కాలనీలో సాగర్ బ్యాక్ వాటర్ చూసి ఆనంద పడటం, అక్కడ బోట్లలో షికారు చేసి వెళ్తున్నారు.

సాగర్ బ్యాక్ వాటర్ లో బోటింగ్ సౌకర్యం

ఏ కో టూరిజం పార్కులో భాగంగా సాగర్ బ్యాక్ వాటర్ లో బోటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. బ్యాక్ వాటర్ లో పెద్దగా నీటి అలజడులు ఉండవు. ఎలాంటి కదలికలు లేని బ్యాక్ వాటర్ లో పెద్దగా ప్రమాదాలు కూడా ఉండవని అధికారులు పేర్కొంటున్నారు. అయినా ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూనే బ్యాక్ వాటర్ లో బోటింగ్ సౌకర్యాన్ని కల్పించనున్నారు. అందులో భాగంగా 50 మంది ప్రయాణించేలా ఒక బోటును, 25 మంది ప్రయాణించేలా మరో బోటును ఈ విధంగా పలు బోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో సాధారణ బోట్ల ద్వారా పర్యాటకులు అక్కడిఅందాలను వీక్షిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో పార్కు అభివృద్ధి పనులకు టెండర్లు పిలవనున్నారు. ఒక సంవత్సర కాలంలో పూర్తిచేసి ఏకో టూరిజం పార్కు ప్రారంభమైతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఆయా ప్రాంతాలవారికి ప్రత్యక్షంగా పరోక్షంగా కొంత ఉపాధి అవకాశాలు మెరుగు పడనున్నాయి.

వైజాగ్ కాలనీకి ఇలా వెళ్లాలి......

నేరేడు గోమ్ము మండలం వైజాగ్ కాలనీలో సాగర్ బ్యాక్ వాటర్ లో నల్లమల్ల అటవీ అందాలు ఏకో టూరిజం ప్రాంత అందాలను వీక్షించాలంటే హైదరాబాదు నుంచి 100 కిలోమీటర్లు ప్రయాణించి దేవరకొండకు చేరుకోవాలి. అక్కడి నుంచి 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న చందంపేట మండలం పోలేపల్లి గేటు వద్దకు చేరుకోవాలి. అటు నుంచి నేరేడు గో మ్ము మండలం పెద్దమునిగల్ గ్రామాల మీదుగా 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తే వైజాగ్ కాలనీకి చేరుకోవచ్చు. వైజాగ్ కాలనీలోని కొండలు ,కోనలు ,గుట్టల అందాలను వీక్షించిన అనంతరం వైజాగ్ కాలనీకి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవర చర్ల మునుస్వామి దేవాలయాన్ని దర్శించుకోవచ్చు.

పార్కు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

సాగర్ బ్యాక్ వాటర్ లో నిర్మితమవుతున్న ఏకో టూరిజం పార్కు ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అనేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రూ. 60 లక్షలతో ఈ పార్కులో ఫెన్సింగ్, రోడ్లు ,హరితహారం మాదిరిగా అభివృద్ధి చేయడానికి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఈ నిర్మాణాలకు తోడు భవన నిర్మాణాలు, డైనింగ్ హాలు, మీటింగ్ హాల్, రెస్టారెంట్లు, చిల్డ్రన్ పార్కు ,జంగల్ సఫారీ తో పాటు బోటు సౌకర్యం కల్పించేందుకు మరో రూ 3 కోట్ల పనులకు త్వరలో టెండర్ ప్రక్రియను కూడా నిర్వహించనున్నారు. ఈ టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆ పనులను కూడా చకచకా చేపట్టనున్నారు. సుమారు రూ. 3.60 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులతో నల్లమల్ల అటవీ ప్రాంతంలోని కృష్ణ పరి వాహకంలో సాగర్ బ్యాక్ వాటర్ సమీపంలో అద్భుతమైన పార్కు త్వరితగతిన పర్యాటకులను కనువిందు చేయనుంది .ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలతో అటవీ అభివృద్ధి సంస్థ చర్యలు చేపడుతుంది.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ- చింతపల్లి



అధికారులు సమన్వయంతో పని చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారంచింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు . గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, సర్పంచ్ ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అన్ని బలాల కంటే ప్రజాబలం గొప్పదని కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్ర సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. విద్య, వైద్యం, ఎలక్ట్రానిక్, సాగునీరు పై అధికారులు తప్పకుండా దృష్టి సాధించాలన్నారు. జెడ్పీటీసీ , ఎంపీపీ , ఎంపీటీసీ లకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడం చేత వారిని పదవి విరమణ పొందుతున్న వారికి ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి, మెమొంట్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్,సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్,వైస్ఎంపీపీ యాది గౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,అంగారేకుల గోవర్ధన్,ఎరుకల వెంకటయ్య గౌడ్,కొండల్,శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీలు హరి నాయక్, రవి నాయక్,ప్రజా ప్రతినిధుల,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాలునాయక్

- కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



బడుగు,బలహీన,వెనుక బడిన వర్గాలు అధికంగా ఉన్న దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే,జనం మెచ్చిన జనహృదయనేత, గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా చోటు కల్పించి,ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఉమ్మడి పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వాన్ని కోరారు.నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఆయనో ధైర్యం, భరోసా. ప్రజల కష్టాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి నిత్యం వారి కోసం పనిచేసే నేత. అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న ఆపదలో తనను నమ్ముకుని వచ్చిన కార్యకర్తలను,ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాడు.గతంలో ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మెన్‌గా గా పనిచేసిన కాలంలో మండలంలోని గ్రామాలలో మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్, మురుగునీటి కాలువలు, తాగునీటి వసతులు కల్పించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల నుండి మండల కేంద్రాన్ని కలిపే అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆయన సారథ్యంలో మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల పలు గ్రామాల్లో సీసీ రోడ్లు వేయించారు. తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట్ల బోర్లు వేయించి, మోటర్లు, పైపులు అందజేసి ప్రజల దాహార్తి తీర్చారు. ప్రభుత్వంలోని పెద్దలతో సత్సంబంధాలు కలిగిన నేతగా పేరుంది. మంత్రి పదవి వస్తే వెనుకబడిన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడన్న ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుకుంటున్నాను.



పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఉన్న పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఆకస్మిక తనకి చేశారు. స్టేషన్లో రికార్డులను సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. కేసులు పెండింగ్లో లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. సరిహద్దు రాష్ట్రాలు నుండి గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా జరగకుండా చూడాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట డిఎస్పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సీఐ రాము, రూరల్ సీఐ రజిత రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బీబీనగర్ చెరువుకట్టకు మరమ్మతులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్ జిల్లా పరిపాలన అధికారి జగన్‌కు వినతి పత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ నాయకులు వంగరి పరంకుశం, ముంతోజు అశోక్‌చారి ఉన్నారు.

జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రానికి చెందిన గట్టు భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, కుమ్మరిలక్ష్మణ్, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, సంఘం మధు,చింతల కృష్ణ,సంఘం వేణు,భూక్యా శ్రీనివాస్ పాల్గొన్నారు.

నల్ల యాదమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో పోచమ్మ గుడి వద్ద ఇటీవల అనారోగ్యంతో నల్ల యాదమ్మ మరణించగా , మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం, పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.తక్షణసాయంగా 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులు లయన్, డాక్టర్ చింతకింది మురహరి, చిక్క శ్రవణ్‌కుమార్, డాక్టర్ చింతకిందివెంకటేష్, గజ్జెల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యువజన నాయకులు గుళ్లైన శివాజీ అన్నారు.మంగళవారం జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లికి యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శరత్,శివాజీ,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గేదెలతో వెళుతున్న డీసీఎంను లారీ ఢీకొని 5 గేదెలు మృతి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామ శివారులో గేదెలతో వెళుతున్న డీసీఎంను వెనకనుంచి లారీ ఢీకొట్టడంతో ఐదు గేదెలు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా నుండి ఎలాంటి అనుమతులు లేకుండా డీసీఎంలో 22 గేదెలను హైదరాబాద్ తరలిస్తుండగా సూర్యాపేట నుండి దంతాల పల్లికి వెళ్తున్న లారీ వెనకనుంచి ఢీకొట్టడంతో ఐదు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెలను పశు వైద్యాధికారి ఆసిఫా పరీక్షలను చేసి గేదెలను పూడ్చివేశారు. మిగిలిన 17 గేదెలను గేదెల సంరక్షణ కేంద్రమైన గోశాలకు పంపించారు. అక్రమంగా తరలించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధు నాయుడు తెలిపారు. వారి వెంట నూతనకల్ పశువైద్యాధికారి రవికుమార్ జందార్ మల్లయ్య రైతు మిత్రలు నాగేలి శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

సమస్యల వలయంలో మోత్కూర్ గురుకుల పాఠశాల

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం విద్యార్థి యువనజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గురుకుల బాలుర పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రోజులుగా మోత్కూర్ గురుకుల బాలుర హాస్టల్‌లో కనీసం మెను పాటించుకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. నాసిరకం పాల ప్యాకెట్లను పాలను విద్యార్థులకు అందిస్తున్నారని పూర్తిగా కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణలో పాఠశాల నడుస్తుందన్నారు.పాఠశాల చుట్టూ కనీసం ప్రహరీ లేకుండా లక్షల రూపాయలను ప్రతినెలా బిల్డింగ్ యాజమాన్యానికి కడుతున్నారే తప్ప కనీసం బిల్డింగ్ మరమ్మతులు చేయించడం లేదన్నారు.విరిగిపోయిన రేకుల కొట్టంలో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారని, కనీసం మినరల్ వాటర్ సౌకర్యం కల్పించలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్, కుమార్, జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్,యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్,అనిల్,శ్రీకాంత్,ప్రవీణ్, వెంకటేష్,రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో మర్యుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జపయజ్ఞం ఘనంగా నిర్వహించారు.ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా రఘునాధపురం భగవత్ సేవ సమాజం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రియ భగవత్ భక్తులందరూ శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవముగా హరే రామ నామ నగర సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకాటి బాబురావు, సామల భాస్కర్,కటకం సంతోష్, బొద్దుల వెంకటేశం, శ్రీమతి మాడూరి సునంద, సామల రమేష్,బిజ్జాల ఈశ్వర్, బల్ల నాగభూషణం, శ్రీనివాస్, రేగొండ వెంకటేశం, దుడుక బాలాజీ, బల్ల వివేక్, బెజగం ఆత్మలింగం, చేన్న బాలసిద్ధులు, ఉప్పల రమేశ్, బూరెల శ్రీనివాస్, సామలగౌతమ్‌కృష్ణ, లోక శ్రీనివాస్, చిప్ప సుదర్శన్, బల్ల గణేష్, లోక వెంకటేశం, ఆడెపు శివ, కొండసురేష్, గుజ్జ రామచంద్రం, భీమనపల్లి రమేశ్ పాల్గొన్నారు.

గ్రూప్ -1,2,3, డీఎస్సీ పోస్టులు పెంచాలని వినతి

నవతెలంగాణ-చింతపల్లి

గ్రూప్-1,2, 3, డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలని కోరుతూ నిరుద్యోగులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ హర్షద్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్యాలిఫై చేయాలి. గ్రూప్ -2,గ్రూప్ -3నోటిఫికెషన్లలో అదనంగా పోస్టులు పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్టుపోన్ చేసినూతన తేదీలను ప్రకటించాలని, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలని, పోలీసు కానిస్టేబుల్ నియామకాల అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో46 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు గొడ్డటి మధు యాదవ్, మండల అధ్యక్షులు శివళ్ల రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, %దీజీ% జిల్లా నాయకులు కుకుడారపు రామకృష్ణ, సీనియర్ నాయకులు కినిదాల శ్రీనివాస్, గజ్జ అభినవ్, కుందేల శ్రీశైలం, బినమోని భిక్షం, గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం, ఇంద్రపాలనగరం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవితం - సందేశం పుస్తకాలను ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆఫౌండేషన్ అధ్యక్షులు పాలెం వెంకటేశం మాట్లాడుతూ సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 95 మంది విద్యార్థులకు, ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు అందజేశామన్నారు.ఈకార్యక్రమంలో కల్లెట్ల అరుణ్ సాగర్, యాట మహేందర్, హరినాథ్ బడుగు, ఉదయ్ కిరణ్, గంజి విజయ్ కుమార్, భూమిక నల్ల, సంకీర్తిక బద్దం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కోలా శంకర్ చిరస్మరణీయుడు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజల కొరకు పనిచేసిన సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోల శంకర్ చిరస్మరణీయుడని పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు. ఆలేరు మండలంలో కొలనుపాక గ్రామంలో మంగళవారం కోలాశంకర్ 34వ వర్ధంతి సభ నిర్వహించారు.ముందుగా జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమరవీరుల సంతాప సూచికంగా అరుణ పతాకాన్ని ఎగురవేసి , రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి, నాయకులు కళ్లెపు అడివయ్య, మామిడాల సోమయ్య, పైసా రాందాస్, ఎర్రంబెల్లి ఐలయ్య, కోలాసోములు,పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్,నాయకులు ఎం.మహేష్, ఎం.భానుచందర్, గడ్డం కార్తీక్, ఎం.మధు,పీవైఎల్ నాయకులు కోలా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడికుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, పాకాల సరిత,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబు, ఇక్కిరి కుమార్,చిరబోయిన కొమురయ్య,పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,పాకాల నరేష్, గడ్డం మల్లేష్, వంగాల నర్సింహారెడ్డి, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, తమ్మడి అంజయ్య,శిఖిలం వెంకటేష్,గోవిందు పరమేష్, సిరిమర్తి నర్సయ్య ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

- రైతులకు సేవ చేసి చైర్మెన్ పదవికి వన్నెతెచ్చేందుకు కృషి చేస్తా

నవతెలంగాణ- మునుగోడు

డీసీసీబీ చైర్మెన్‌గా ఎన్నికై తొలిసారి మండల కేంద్రానికి విచ్చేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూల మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చైర్మెన్ పదవికి వన్నె తెచ్చే విధంగా రైతులకు సహకార సంఘం నుండి రుణాలు , ఎరువులు, విత్తనాల తో పాటు సహకార బ్యాంకు ద్వారా రైతులకు అంతే సబ్సిడీ రుణాలను అందించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నల్గొండ ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. తమ చైర్మన్ పదవి కోసం కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,మండల కాంగ్రెస్ నాయకులు అనంత లింగస్వామి ,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ,జంగిలి నాగరాజు , బీసం విజయ్ కుమార్ ,మందుల బీరప్ప ,బొల్లం మహేష్ , వర్రే సింహాద్రి తదితరులు పాల్గొన్నారు .



నేర్మట గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

నవతెలంగాణ - చండూరు

గతంలో నేర్మట గ్రామానికివిద్యార్థుల కోసం, ప్రజల కోసం వేసిన ఆర్టీసీ బస్సును మళ్లీ పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ కోరారు. మంగళవారం నల్లగొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ కు బస్సును పునరుద్ధరించాలని కోరుతూ విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు మండల పరిధిలోని మారుమూల ప్రాంతాలైన గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలోఉదయం మాల్ నుండి నేర్మట వచ్చి నల్లగొండకు, మళ్లీ సాయంత్రం నల్లగొండ నుండినేర్మట కు వచ్చి మాల్ కు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, ఆ బస్సును రద్దు చేశారని తక్షణమే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొంపెల్లి నాగేశ్వరి, జెర్రిపోతుల స్నేహ, వాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

4న మాదిగల ఉపకులాల దండోరాను జయప్రదం చేయండి

నవతెలంగాణ- చిట్యాలటౌన్

హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఈనెల 4న మాదిగ ఉపకులాల దండోరా రజతోత్సవాలని జయప్రదం చేయాలనిఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గం ఇన్‌చార్జి పోలేపల్లి సత్యనారాయణ కోరారు. మంఘలవారం పట్టణకేంద్రంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఏర్పాటు అయ్యి 30 సవత్సరాలు అవుతున్న సందర్భంగా రజతోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ ఈ రజతోత్సవాలకు మాదిగ కులాల ఉద్యమ కారులు అందరూ హాజరై విజయవంతం చేయాలనీ కోరారు .ఈ కార్యక్రమంలో పిల్లి నగేష్ మాదిగ, భరలా వెంకన్న మాదిగ, జిట్టా స్వామి మాదిగ, జిట్టా సైదులు , తదితరులు పాల్గొన్నారు.

7న వరంగల్‌లో మాదిగల ఆత్మ గౌరవ కవాతు

నవతెలంగాణ-నిడమనూరు

ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల అయినా సందర్భంగా ఈ నెల 7న వరంగల్లో మాదిగల ఆత్మగౌరకవాతును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న కోరారు. మంగళవారం మండలం లోని ముప్పారం గ్రామం లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు . మాదిగలలో 59 కులాలు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందుకునే సమయం దగ్గరలోనే ఉందని మహాజననేత మందకృష్ణ మాదిగ కళా నెరవేరబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి శంకర్ మాతంగి గణేష్ జిల్లా కృష్ణ ఆలంపల్లి వెంకటేశ్వర్లు ఆలంపల్లి సాయిలు ముడి పరుశరాములు ఆలంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంగపల్లి దీక్షను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ సాధనకై వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేపట్టే దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో జూలై 7న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర చేపట్టే దీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న జరిగే దీక్షకు జోగులాంబ గద్వాల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఇందిరాపార్క్ తరలి వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొండి కత్తి అశోక్, ఉట్కూరి మోహన్ మాదిగ, హరి మాదిగ,కిరణ్ మాదిగ, కుందూరు శ్రావణ్ , రాకేశ్, మహేశ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సలహాలు, సూచనలను తీసుకుంటాం

నవతెలంగాణ- చండూరు

ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు చేపట్టిన రైతు భరోసా పథకం అమలు విధానంపై రైతుల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా సహకార ఆడిట్ అధికారి డిప్యూటీ రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక కోపరేటివ్ బ్యాంకు వద్ద పీఏసీఎస్ చైర్ పర్సన్ కోడి సుష్మ అధ్యక్షతన రైతు భరోసా పై రైతుల సలహాలు సూచనలు అనే అంశంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతుల కోసం అమలు చేయనున్న రైతు భరోసా పథకం పై రైతుల సలహాలు సూచనలను మినిట్స్ లో రూపొందించి పంపించడం జరుగుతుందన్నారు. హాజరైన రైతులు ఒక్కరుగా తమ అభిప్రాయాన్ని వేదిక ముందు తెలపాలని సూచించారు. రియల్ ఎస్టేట్ భూములు సాగులో లేని భూములు కొండలు, గుట్టలు వంటి భూములకు ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు ఇవ్వకూడదని తీర్మానంలో కోరారు. 10 ఎకరాల లోపు భూములు కలిగిన రైతులకు రైతుబంధు వచ్చేలా చూడాలని ఇందుకు ఎలాంటి షరతులు విధించొద్దని కోరారు. ఇచ్చే రైతుబంధును కూడా సకాలంలో ఇవ్వాలని,



ఎరువులు,విత్తనాలు సబ్సిడీ పైన ఇవ్వాలని, రైతు బీమాను కచ్చితంగా కొనసాగించాలని అలాగే పంటల బీమాను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఫీల్డ్ సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ వంగూరి విజయ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి రేవతి , చండూరు మండల క్లస్టర్స్ ఏ ఈ ఓ లు గౌరవ పాలకవర్గ సభ్యులు సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రయివేట పాఠశాలలలో రాష్ట్ర ప్రభుత్వం , విద్యాశాఖ , ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని కోరుతూ సీఆర్‌పీఎఫ్ఐ, కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కార్యాలయంలో ప్రయివేటు పాఠశాలల వ్యవహార శైలిపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా ప్రధానకార్యదర్శి పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రయివేటు పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో భోదన చేయిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయస్తున్నారని తెలిపారు.అనుమతులు లేకున్నా ఫౌండేషన్‌ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ విద్యార్థులకు 25ఉచిత సీట్లు కేటాయించాలని డిమాడ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు మేడవత్ అశోక్‌నాయక్, జిల్లా జాయింట్ సెక్రెటరీ మొరిగాడి సిద్దులు, పట్టణ అధ్యక్షులు మొరిగాడి ఉపేందర్ ఉన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలో చైర్మెన్గా ఎన్నికైన దాసరి సైదులు, పాలకవర్గ సభ్యులు మంగళవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం చైర్మన్ గా ఎన్నికైన సైదులు, పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవుల సురేందర్, మెట్టు వెంకటేశం, వలిగొండ సోమయ్య ,వలిగొండ సత్యనారాయణ, మెట్టు నరసింహ, మెట్టు నాగ శంకర్, రాజ్ కుమార్, నందిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

గత మూడు రోజుల క్రితం చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు మోడల్ స్కూలుకు రావాలంటే ఇబ్బందికరంగా మారిందని పాఠశాల ప్రిన్సిపల్ రైస్ ఉన్నిసా బేగం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అడిగిన వెంటనే చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బస్సును ప్రారంభించారు. విద్యార్థులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,వివిధ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పది సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తిచేసి పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదని ఔరవాణి , బ్రాహ్మణ వెల్లంల లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు పంచడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వంలో జాప్యం జరుగుతుందని డబల్ బెడ్రూమ్ ఇల్లు వెంటనే లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న మండల కమిటీ సభ్యులు దండు రవి, అర్ధం శ్రీను , ఐతరాజు నరసింహ, యాదగిరిరెడ్డి , దండు నాగరాజు, యాదమ్మ నరసింహ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఏసిరెడ్డి శ్రీరామ్ రెడ్డి , ఎసిరెడ్డి కృపాకర్ రెడ్డి ల జ్ఞాపకార్థం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా వివిధ గ్రామాల నుండి వచ్చి కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులకు మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ , పిఎసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ కుమార్ ,బత్తుల సత్తయ్య గౌడ్ ,గోపగోని నరసింహ గౌడ్ ,బుస్సు శ్రీనివాస్, బొబ్బలి చంద్రారెడ్డి , బత్తుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సహృదయ వృద్ధాశ్రమంలో 9వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకొని, ఎన్నో సామాజిక, రాజకీయ సమస్యలను పరిష్కారం చేసిన సుమన్ టీవీ తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాయగిరి లోని సహృదయ వృద్ధాశ్రమంలో ఎస్ టీవీ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు సురుపంగ ప్రకాష్, గడ్డమీద శేఖర్ తదితరులు సుమన్ టీవీ యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ సిబ్బంది శరత్ చంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, పిట్టల అరుణ్, ప్రవీణ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.